

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 22 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 18










# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ తో సుఖశాంతులు పెంపొందాలి

మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రారంభోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, కుడా చైర్మన్ మేయర్‌లు బతుకమ్మ పాటలు పాడిన మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు


**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య:** ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజుల పాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో , వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మిగతా 2లో..



2 లో

## నేటి నుండి శ్రీ దేవి శరన్నవ రాత్ర మహోత్సవ వేడుకలు

హరిద్ర మాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు



## మేడారానికి 23న సీఎం రాక

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

మేడారంలో అధికారులతో సమీక్ష,



తాడ్వాయి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను ఈనెల 23న మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్ల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్,ఎస్పి శభరిష్ లతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ మిగతా 5లో..



## బలవంతంగా రైతుల భూములను లాక్కోవద్దు

రెండో పంట నష్టపరిహారం అందించాలి

పిసా కమిటీ నిర్ణయం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి

మేడారంలోని అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్

6 లో

## దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




5 లో

# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా



ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారని అన్నారు. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్




పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు





నిదర్శనంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలో కలెక్టర్లు స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుండి శ్రీ దేవి శరన్నవ రాత్ర మహోత్సవ వేడుకలు

### హరిద్ర మాతగా దర్శనమిచ్చిన భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: నేటి నుండి వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా భక్తి ప్రపత్తులతో జరుపబడే శ్రీ దేవీ శరన్నవరాత్ర మహోత్సవములకు ఆదివారం అంకురార్పణ జరిగినది. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట జగత్ప్రసూతికా అలంకారం జరిపి భక్తులకు అమ్మవారి హరిద్ర దర్శనాన్ని జరిపారు. భక్తులు సమర్పించిన 27 కిలోల స్వచ్ఛమైన హరిద్రా (పసుపు) చూర్ణంతో అమ్మవారికి హరిద్రాభిషేకం నిర్వహించారు. అతంకుముందు పూజారులు వైదికమైన క్రతువు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం జరిపి హరిద్రామయమైన అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించారు. మధ్యాహ్నం వరకు భక్తులందరూ దర్శించుకునే విధంగా అవకాశం కల్పించారు. అనంతరం అంకురార్పణ



చేశారు. పసుపుమయమై ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులు తమకు కలిగిన ఆనందానుభూతిని మాటల్లో వర్ణించలేమని తెలిపారు.



# నక్కరి కృష్ణవేణి కి ఆర్థిక సహాయం



### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు

### వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 21 సూర్య మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 3000 రూపాయలు. 25 కేజీల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్వర్యంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరంభం గ్రామం వీర భద్రవరం లో గత సంవత్సర కాలంగా నిరుపేద కుటుంబనికి చెంది. గత కొద్దిరోజుల క్రితం భర్త ని కొడుకు చనిపోయారు.అనాధ గా ఉండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతు. ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బందిపడు తున్న, నక్కరి కృష్ణవేణిఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 3000 రూపాయలు. 25 కేజీల రైస్ బ్యాగ్. అందజేసి.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, సొలం ఓంపతి .పోడెం సురేష్. బంద రాము. గగ్గురి రమేష్. బట్ట నారాయణ. చీడెం రుశ్వేశ్వరరావు. చీడెం పుల్లయ్య.బట్ట శేఖర్. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు. బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు గురుమూర్తి. మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద శ్రీకాంత్. కొప్పుల ప్రసాద్. మంచర్ల రమేష్. మంచర్ల జక్కులు. మాటూరి సుదర్శన్. మంచర్ల అబ్బరాజు. కుంట సందీప్. బంధ సాంబం. కుంట సంపత్. సొలం నాగేశ్వరరావు మునిగేలా ఊర్మిళ. మంచర్ల రేవతి . మంచెర్ల వెంకటేశ్వరరావు. కుంట ఆదినారాయణ. కంటెం ఆదినారాయణ. కొంగురి శాసంత్. కంటం ప్రణయ్. లంజపల్లి చంటిబాబు. గుద్దేటి చరణ్.ఇండ్ల శివకుమార్. గద్దల ధనుంజయ్. కట్టం అభిషేక్. గుద్దేటి అరుణ్. మంచర్ల పురుషోత్తం. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలి



### యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

### రాజకీయ లబ్ధి కోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు యూరియా కొరత రాకుండా చర్యలు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేపూరి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి రైతులకు యూరియా బస్తాలు అందించాలని, ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్దికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



జఫర్ గడ్, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 22న జన గాం జిల్లా కేంద్రంలో బతు కమ్మ సంబురాలను నిర్వ హిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘం జిల్లా జోన్ చైర్మన్ గందె సోమన్న,సేవాదళ్ జిల్లా కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమా ర్ తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుచూ తెలంగాణ ఆడపడుచులకు ప్రీతి కరమైన పండుగలలో బతుకమ్మ పర్వది నంకు అత్యంత ప్రాముఖ్యత ఉందని, ప్రకృతితో మమేకమైనటు వంటి ఈ పండుగను ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమొద్ కుమార్ ప్రోత్సాహంతో మహిళా విభాగం పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలను జనగాంలో గాయత్రీ పంక్షన్ హాలులో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉత్సవాలలో ..అందంగా పేర్చబడిన బతుకమ్మలకు బహుమతులుంటాయన్నారు,ఈ కార్యక్రమంలో మండల మహిళా సంఘం పీఎస్ టీ అంచూరి కమల, దాంశెట్టి శ్రావ్య, దొడ్డ ఉమ పాల్గొన్నారు.

## కొంగల జలపాతం లో యువకుడు మృతి



వాజేడు సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య ; ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగల జల పాతంలో హైదరాబాద్ రామంతపూర్ చెందిన యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కథనం ప్రకారం హైదరాబాదులోని రామం తపూర్ కు చెందిన 8 మంది స్నేహితులు హర్షా రెడ్డి, శివరాం రెడ్డి ,అభిరాం రెడ్డి , అర్జున్ ,సాక్షి ,పూజ ,రాకేష్ లు కలిసి కొంగాల జలపాతాన్ని చేరుకున్నారు ఇందులో ఒకరు అమ్మాయి మిగతా ఏడుగురు అబ్బాయిలు వీరంతా స్నేహితులు కాగా మహేశ్విన్ జలపాతం పైకి ఎక్కి సెల్ఫీ తీసుకుంటూ కాలుజారి జలపాతం లో పడిపోవడంతో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు

## కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించుకున్న ఆదివాసి విద్య కుసుమం



గోవిందరావుపేట, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ వంగ భవ్య శ్రీ కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించుకున్నారు. శనివారం విడుదల చేసిన కౌన్సిలింగ్ ఫలితాల్లో కేఎంసి లో మెడికల్ సీట్ అలాట్ అయినట్టు తేలడంతో తల్లిదండ్రులతోపాటు బుస్సాపూర్ గ్రామస్తులు సంతోషపడ్డారు. గ్రామానికి చెందిన వంగభవ్య శ్రీ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తునే పాపకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడంతో కెఎంసిలో సీటు దక్కింది. ఆదివాసి గిరిజన బిడ్డకు అత్యున్నత మెడికల్ కళాశాలలో సీటు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గీసుగొండలో చీకట్లోనే బతుకమ్మ ఆటలు

**గ్రామపంచాయతీ సిబ్బందిని నిలదీసిన స్థానికులు**

**మొదలైన ఎంగిలిపూల బతుకమ్మ**



గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : గీసుగొండ మండల కేంద్రంలో ఆడబిడ్డల ఆత్మీయ పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా మొదలయ్యాయి. ఉదయమే కొత్త బట్టలు కట్టుకొని గునుగు, తంగేడు తదితర రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.సాయంకాలం ఆడబిడ్డలంతా గ్రామ దేవాలయం వద్దకు బతుకమ్మలతో తరలివచ్చి బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటల



చప్పట్లతో దరువు వేశారు .గీసు గొండ మండలంలో స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్ద,దేవాలయాల సమీపంలోనూ బతుకమ్మలను ఉంచి ఆటలాడారు. అనంతరం బతుకమ్మల ను చెట్ల కింద,ఆలయాల ఎదుట నిమజ్జనం చేసి సత్తుపిండి వాయినాన్ని పంచుకున్నారు.కాగా బతుకమ్మ ఆటలాడే స్థలంలో లైట్లతో పాటు పలు సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు గ్రామపంచాయతీ సిబ్బంది,నిర్వాకులపై మండిపడ్డారు.

## సద్దుల బతుకమ్మ, దసరా పండుగలు

# విజయవంతం గా నిర్వహించాలి



**అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్ల ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**

పరకాల, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్, సద్దుల బతుకమ్మ , దసరా పండుగకు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని వరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని అంగడి మైదానం, దామెర చెరువు వద్ద జరగనున్న బతు





కమ్మ ఉత్సవాల ఏర్పాట్ల ను ఎమ్మెల్యేరేవూరి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మహిళలు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొనబోతున్నందున తాగునీరు, శానిటేషన్, లైటింగ్ వ్యవస్థ, భద్రత వంటి సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రానికి చేరిన584 మండలాల ఉద్యమకారుల చైతన్య యాత్ర

**తెలంగాణ ఉద్యమకారులకు**

**ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో నిస్థానిక అమరవీరుల స్తూపం వద్దకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఆదివారం ఉదయం చేరుకుంది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సీమ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీకాంత్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి. అమరులైన వారందరికీ తెలంగాణ సాంప్రదాయ ప్రకారం పితృఅమావాస్య రోజు బియ్యం ఇవ్వడం జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దేశ గాని కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీను మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమాలతో త్యాగాలతో, పోరాటాలతో బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల సంక్షేమ ఆత్మగౌరవం గురించి అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాలని 8 సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటు చేశామన్నారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్సరాలలో తెలంగాణ ఉద్యమకారులని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగం చేసిన ఉద్యమకారుల ఆత్మగౌరవం లేకుండా అవకాశాలు లేకుండా కనీసం తమ కుటుంబాలు గడపడం కూడా కష్టంగా ఉందన్నారు. అటువంటి ఉద్యమకారులని ఆదుకోవాలని ఝార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా ఇక్కడి తెలంగాణలో తెలంగాణ



ఉద్యమకారుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం హామీలను వెంటనే అమలు చేసారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి 10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి.తెలంగాణ కళాకారుల సంక్షేమ కూడా ఏర్పాటు చేయాలి.తెలంగాణ ఉద్యమకారులకి ఉచిత విద్య, బస్సు ట్రైన్ ఆరోగ్య కార్డులు సంక్షేమ పథకాల్లో 20% కోటా కేటాయించాలి.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రతి నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారులని గౌరవించుకోవాలి.సామాజిక, ప్రజాస్వామ్య సంపూర్ణ తెలంగాణ కోసం కృషిచేయాలి.ఆమరణవరతు కుటుంబాలన్నింటిని (1200 మంది) ప్రభుత్వం ఆదుకోవాలి. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ ఉద్యమకారులకి ప్రాధాన్యత ఇవ్వా లి.తెలంగాణలోని పరిశ్రమలన్నిటిలో తెలంగా ణ ప్రాంతవాసులకి 90% ఉద్యోగ అవకాశాలు కేటాయించాలి.తెలంగాణ విద్యార్థి ఉద్యమకా రులకి ఉద్యోగాలలో 20% కోటా కేటాయించా లి. అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకి ప్రాధాన్యత కల్పించి పదవులు కేటాయించాలి. ఈ లక్ష్యల కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని ఉద్యమకారులందరు ఐక్యంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం సామాజిక ప్రజా స్వామ్య తెలంగాణ కోసం పనిచేద్దాం వారు పిలుపునిచ్చారు. ఈనెల 26.10.2025 రోజున హైదరాబాద్లోని ఇందిరపార్కు వద్ద జరుగుతున్నటువంటి తెలంగాణ ఉద్యమ కారుల హామీలు అమలు సదస్సు కి తెలంగాణ ఉద్యమకారులందరు హాజరై విజయవంతం చేయాల్సింగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శిసురెంధర్ రెడ్డి,జానకి రెడ్డి ,జగన్ నాయక్ ,గుండు. దయానంద్, ఎ.శివకుమార్ నేత ,చంద్రబాను,వీరస్వామి సోమారపు వీరస్వామి ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శ, జిల్లా సలహాదారులు సమ్మెట సమ్మయ్య గౌడ్, మరిపెడ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్, బోడపట్ల వెంకన్న, కాజా మియా, గంధసిరి వేణు, వెంకట్ నారాయణ, బింగి రమేష్ యాదవ్, అప్పయ్య, అప్సర్, సలీం, మహబూబ్ ఇతరులు పాల్గొన్నారు.

# మేడారానికి 23న సీఎం రాక












మొదటి పేజీ తరువాయి..

రూమ్ తో పాటు జాతర పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని,ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం,మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన,అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన,సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతల పై ముఖ్యమంత్రికి అపార నమ్మకం ఉన్నదని, మేడారంకు ముఖ్య మంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు.ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.అంతకు ముందు మేడారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్,పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు,ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్,ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ మండలంలో దోపిడీ దొంగల బీభత్సం

**తండాలే టార్గెట్ గా వరుస దొంగతనాలు**

**అడ్డుకోబోయిన వ్యక్తిపై దొంగల దాడి**

**సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం**

**దొంగలను పట్టుకునేందుకు**

**ప్రత్యేక పోలీసు బృందాల గాలింపు**

గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలో శనివారం అర్ధరాత్రి దోపిడీ దొంగలు బీభత్సం సృష్టించారు.శనివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు దోపిడి దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడ్డారు.వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,మామునూరు ఏసీపీ వెంకటేశ్వర్లు,సీఐ మహేందర్ ,సంఘ





టన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని దశ్రు నాయక్ తండా శివారు సింగ్యా తండాలో బాదావత్తు భద్రమ్మ,విశ్వనాథపురం గ్రామంలో రవీందర్,భూక్య భిక్షపతి, అక్కినపల్లి ప్రదీప్ ఇళ్లల్లో దోపిడి దొంగలు బంగారం, వెండి,నగదు దోచుకెళ్లారని,వాటి విలువ రూ.1,69,960 విలువ ఉంటుందని తెలిపారు.కాగా ఇదే గ్రామంలో దొంగలను ప్రతిఘటించిన ఆంగోతి స్వామిపై దాడి చేసి గాయపరిచారని,నంద నాయక్ తండా గ్రామంలో గ్రామస్థులు ప్రతిఘటించడంతో దొంగలు పారిపోయారని తెలిపారు. దొంగల కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.డాగ్స్ స్క్వాడ్,వేలు ముద్ర నిపుణులు ఆధారాలు సేకరిస్తున్నారని,త్వరలోనే దొంగలను పట్టుకుంటున్నారు.

## దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ , సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని పేర్కొన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దన్నారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ ప్రత్యేక్షంగా చూసుకోవచ్చునని తెలిపారు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలని పేర్కొన్నారు. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలన్నారు. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు.



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

# బతుకమ్మ వేడుకలు

## రాయపర్తి లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

రాయపర్తి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఆడపడుచులు ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు ఆడపడుచులు ఉదయాన్నే తమ పనులు ముగించుకుని తమ వాకిళ్ళ ముందు తోటి మహిళలతో కలిసి గునుగు తంగేడు చామంతి బంతి రుద్రాక్ష పువ్వులతో పాటు తీరొక్క పువ్వులు తెచ్చి బతుకమ్మను అందంగా పేర్చి అందులో గౌరమ్మకు చిహ్నంగా భావించే గుమ్మడి పూలు మధ్యలో పెట్టి పసుపు కుంకుమలు చల్లారు అనంతరం తమ ఇష్ట దేవుళ్ళ ముందు బతుకమ్మను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆడపడుచులు సాంప్రదాయ బద్ధంగా అంత కలిసి బతుకమ్మను పట్టుకొని ఉయ్యాల పాటలు బతుకమ్మ పాటలు పాడుకుంటూ గ్రామంలోని పురవీధుల గుండా వెళ్లి చెరువుగట్లపై బతుకమ్మను ఒక దిక్కు ఉంచి మధ్యలో వెంపలి చెట్టు ను అమర్చి ఆ బతుకమ్మ ల చుట్టూ ఆడపడుచులు యువతులు అంత ఆడి పాడి కోలాటాలు వేసి ఉయ్యాల పాటలు పాడి ఎంతో సరదాగా గడిపారు అనంతరం పోయిరా బతుకమ్మ పోయి రావమ్మ మల్లచ్చే ఏడు మళ్లీ రావమ్మా మమ్ములందరినీ చల్లంగా దీవించవమ్మా అంటూ చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు ఈ బతుకమ్మ వేడుకలతో గ్రామాలలో సందడి వాతావరణం నెలకొంది ఆడపడుచులు అంత తన తోబుట్టువుల ఇంటికి వచ్చి తమ తోటి స్నేహితులతో కలిసి బతుకమ్మ వేడుకలలో పాల్గొని సందడి చేస్తున్నారు.



# బలవంతంగా రైతుల భూములను లాక్కోవద్దు

**రెండో పంట నష్టపరిహారం అందించాలి**

**పిసా కమిటీ నిర్ణయం మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి**

**మేడారంలోని అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి**

**సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్**

తాడ్వాయి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా మేడారం మహా జాతర పరిసరాలలో గల రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి సంఘాల నాయకులు మంత్రి సీతక్కకు జిల్లా కలెక్టర్ లకు వేరువేరుగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం ఈసందర్భంగా విలేకరులతో మేడారం జాతర సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం జరగబోయే జాతరకు మేడారం ట్రస్ట్ బోర్డులో గొట్టు గోత్రాలు కల్గిన ఆదివాసీలను నియమించాలి.మేడారం గ్రామపరిధిలో భూములను ప్రభుత్వం లాక్కోవద్దని, ఆరు గ్రామ పంచాయతీలో గల రైతుల భూములకు రెండో పంట నష్ట పోతున్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి.మేడారం జాతర నిర్వహణకు కొబ్బరి బెల్లం వ్యాపారం స్థానిక నిరుద్యోగ ఆదివాసులకు కేటాయించాలి , జాతర పరిసరాలలో గల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు కాక లింగయ్య ముద్దబోయిన రవి ,చర్ప చంద్రశేఖర్,ఆలం కృష్ణ ,ఆలం శ్రీను, పీర్ల వినోద్,మల్యాల మనోహర్,అల్లెం అశోక్, జెజ్జరి జనార్ధన్ ,కాక భాస్కర్ ,వట్టం భిక్షపతి, కోట శ్రీనివాస్,మహిళలు సంఘాలు చేల శమంతకమణి, ఈసం స్వరూప, మోకాళ్ళ సుగుణ, సౌలం అరుణ, కాక సమ్మక్క లు తదితరులు పాల్గోన్నారు.



# అడ్డగోలు విమర్శలు చేస్తే సహించం

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య

రేగొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ (సూర్య): భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై అడ్డగోలు విమర్శలు చేస్తే సహించబోమని మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మా ఎమ్మెల్యేపై బిఆర్ఎస్ నాయకులు స్థాయికి మించి దిగజారి ఆరో పణలు చేస్తున్నారని, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే చూసి ఓర్వలేకే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇకపై అలాంటి మాటలకు తగిన సమాధానం ఇస్తామని నర్సయ్య స్పష్టం చేశారు. భూపాలపల్లి నియోజకవ ర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృఢసంకల్పంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలే ప్రత్యక్షంగా గమనిస్తున్నారని గుర్తుచేశారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వం పలు పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. విమర్శలు చేయాలంటే ముందుగా తమ హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు చేయలేకపోయిన అభివృద్ధిని మా ఎమ్మెల్యే ఇప్పుడు సాధిస్తుంటే చూసి బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొని బిఆర్ఎస్ తీరును తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పున్నం రవి, బండారి దేవేందర్, వీరబ్రహ్మం, క్రాంతి పలువురు మండల, యువజన నాయకులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 23న మేడారంకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రములోని సమ్మక్క సారలమ్మ ఆర్చి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 న ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర అభివృద్ధి పనులను ప్రారంభించడానికి సిఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు వస్తు న్నారు. సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శనం చేసుకొని , అనంతరం సమ్మక్క సారలమ్మ, అభివృద్ధి పనులు పరిశీలన, శంకుస్థాపనలు అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా నాయకురాలు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ,వ్యవసాయ మార్కెట్ జిల్లా కమిటీ డైరెక్టర్ ముక్తి రామస్వామి,ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక



రాజేందర్,రాపోలు సంజీవ రెడ్డి ,మండల నాయకులు కోళ్ల వెంకన్న ,బడే రాంబాబు , గౌరబోయిన భిక్షపతి,సింగిల్ విండో డైరెక్టర్ యానాళ సిద్ది రెడ్డి , యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్చార్జి శనిగరపు చిరంజీవి , అర్రెం వెంకటేష్ , పడిగ నాగరాజు , అనుమాండ్ల రాజీ రెడ్డి,ఆలేటి జైపాల్ రెడ్డి ,తురుక వీరబాబు , భూషబోయిన రవి , బండారి పెద్ద లక్ష్మయ్య , పురి సమ్మయ్య , పీరుల శ్రావణ్ కుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా

# మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తాం



**మేడారం తల్లుల విశిష్టత**

**ప్రపంచం అంతటా తెలిసేలా పనులు**

**ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను**

**భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం**

గోవిందరావుపేట, సెప్టెంబర్ 21 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల కేతిని ప్రపంచం నలుమూల తెలిసిన ప్రభుత్వం మేడారం జాతర ఏర్పాట్లు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో, గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి ఈ నెల 23 మంగళవారం మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్భముగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ మంగళవారం నాడు మేడారం అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేయనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులు చురుగ్గా చేపడుతుండగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సీతక్క స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రతి విభాగానికి మార్గనిర్దేశం చేస్తూ, చేపట్టాల్సిన పనులపై ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు. అలాగే మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



మేడారం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేస్తారని, అనంతరం అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని స్పష్టం చేశారు. అలాగే రానున్న మేడారం జాతర పనులను పరిశీలించడానికి, మేడారం సమ్మక్క – సారలమ్మ తల్లుల ఆశీర్వాదం కోసం ఈ నెల 23 మంగళవారం రోజున విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు. ప్రతి ఒక్క కార్యకర్త తప్పనిసరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష్టత తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్యతో పాటుగా తాడ్వాయి, గోవిందరావు పేట మండలాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ఏమైంది?



**22 నెలలు కావస్తున్న ఉద్యమకారులను పట్టించుకొని కాంగ్రెస్**

**స్థానిక ఎన్నికలలోపు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే**

**ఉద్యమకారుల సత్తా చూపిస్తాం**

**తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు - డాక్టర్ చీమ శ్రీనివాస్**




గీసుగొండ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న ఇంతవరకు ఉద్యమకారులను పట్టించుకోలేదని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 584 మండలాలలో ఉద్యమకారులతో చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చేరుకుంది. కార్యక్రమంలో మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె నెక్కి 22 నెలలు కావస్తుందని,ఇప్పటివరకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు, నెలకు 25 వేల పెన్షన్ ఇస్తామని ప్రతి పాలసీలో 20% ఉద్యమకారులకు కేటాయిస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను గాలికి వదిలి ఉద్యమకారుల జీవితాలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన రాబోయే స్థానిక సంస్థల లోపు ఈ హామీని నిలబెట్టుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని,లేని ఎడల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉద్యమకారులమందరం ఎన్నికలలో నిలబడతామని ఉద్యమకారుల సత్తా ఏమిటో చూపిస్తామని చీమ శ్రీనివాస్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉద్యమకారుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు, గీసుకొండ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు ఆడెపు రమేష్, గీసుకొండ మండల ఉద్యమకారులు కొంగ సురేందర్,బరుపటి రాజు,ఆలేటి సాంబమూర్తి,కర్ణాకర్,ఎండి మైనుద్దీన్,కక్కర్ల వెంకన్న,మండల సదానందం, నాంపల్లి శ్రీనివాస్,తుప్పరి పరుశరాములు,గోనెల సుధాకర్,కొంగర స్వామి, పోలబోయిన ప్రభాకర్, పోలేకపోయిన రవి, వెంకటరావు, బుచ్చయ్య, సుమారు వందమంది ఉద్యమకారులు ఈ బస్సు యాత్రలో పాల్గొన్నారు.

## తాడిచెర్ల లో ఉచిత మెగా వైద్య శిబిరం

**అనసూయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన**



మల్హార్, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని జెడ్పిహెచ్ఎస్ ఓల్ హైస్కూల్ లో ఆదివారం చంద్రుపట్ల అనసూయమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో మంథిని రెనే హాస్పిటల్, రుద్ర సత్యంబాబు పిల్లల హాస్పిటల్ గోదావరిఖని సహకారం తో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సత్యం బాబు, జనరల్ ఫిజీషియన్ వైద్యులు లక్ష్మి నారాయణ ఈ ఉచిత వైద్య శిబిరంలో తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల తదితర చుట్టూ పక్కల గ్రామల నుండి వచ్చిన సుమారు 500 మందికి ప్రస్తుత సీజనల్ వ్యాధులతో పాటు బిపి, షుగర్ ఈసీజి వంటి పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంతో ఓపికగా వచ్చిన రోగులకు సేవలందించిన వైద్యులకు అనసూయమ్మ ట్రస్ట్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి పలువురు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల మాజీ సర్పంచ్ మల్కా మోహన్ రావు, ట్రస్ట్ డైరెక్టర్ బండ శ్రీకాంత్ పటేల్, సభ్యులు సమ్మయ్య, షేక్ నిషాన్ పాష,లింగన్న పేట అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రాళ్ళబండి ప్రశాంత్, సంజీవ్, విజయ్ కుమార్, రాయమల్లు, చేరాలు, వేముల శేషు తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లి రావమ్మా ఎంగిలిపూల బతుకమ్మ

## అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సందడి

తొర్రూర్ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలో పెద్ద చెరువు వద్ద పట్టణంలో ఉన్న మహిళా మండలంతా రంగురంగుల పూలతో బతకమ్మ పేర్చి సందడి చేశారు. చెరువు అంత పూలవనంగా మారింది. మహిళలంతా కోలాటపాటలతో డీజే మోతలతో, ఆటపాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ సందడి చేయడం జరిగింది. ప్రతి ఏటాబతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన ఘట్టం. ఇది స్త్రీల పండుగ. ఈ తొమ్మిది రోజుల పండుగలో, మహిళలు రంగురంగుల పూలను ఏడు అంచులున్న బతుకమ్మలో పేర్చి, దేవుని పూజించి, బతుకమ్మ పాటలు పాడుతారు. ప్రతిరోజు వివిధ రకాల పప్పులు, ధాన్యాలతో చేసిన నైవేద్యాలు గౌరమ్మకు సమర్పిస్తారు. చివరి రోజున సద్దుల బతుకమ్మతో





ముగిస్తారు. బతుకమ్మ పండుగలో ముఖ్యమైన అంశాలుపూల అమరిక: మహిళలు బతుకమ్మను త్రిభుజాకారంలో తంగేడు, గునుగు, ఎరుపు బంతి పువ్వులు వంటి పలు రకాల పువ్వులతో అలంకరిస్తారు. నైవేద్యాలు: ప్రతిరోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు. మొక్కజొన్నలు, జొన్నలు, నువ్వులు, పప్పులు, బెల్లం, పాలు వంటివి వీటిలో ఉంటాయి. పాటలు మరియు ఆటలు: బతుకమ్మ చుట్టూ మహిళలు చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, వలయాలుగా తిరుగుతూ ఉంటారు. సంస్కృతి, సంప్రదాయాలు: ప్రకృతితో అనుబంధాన్ని, స్త్రీ శక్తిని, పంటల ప్రాముఖ్యతను ఈ పండుగ తెలియజేస్తుంది. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మ పండుగ చివరి రోజున జరిగే ప్రత్యేక కార్యక్రమం ఇది. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగే కాదు, స్త్రీల ఆనందానికి, పర్యావరణాన్ని గౌరవించడానికి కూడా ఒక గుర్తు.







## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్21,మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడడం లేదని న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండల కేంద్రాలు, క్షేత్రస్థాయిలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం లో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదన్నారు. కావున ప్రజలు ఈ ప్రకటనను గమనించి సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ కోరారు.

## నేడు ప్రజావాణి రద్దు

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ సూర్య జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం నేడు రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ( పరిపాలన ) కారణాల వల్ల రేపటి ప్రజావాణి కార్య క్రమాన్ని మాత్రమే రద్దు చేసినందున ప్రజలు ఈ విషయాన్నీ గమనించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల సమర్పించిన మేయర్

### తెలంగాణ ఉద్యమం లో చురుకైన పాత్ర పోషించారని కితాబు

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య: స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు.ఆదివారం దివంగత మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వరంగల్ కొత్తవాడ ప్రాంతం లో గల బాపూజీ నిలువెత్తు విగ్రహానికి స్థానిక పద్మశాలి సంఘ నేతలతో కలిసి ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి మేయర్





పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కేవలం పద్మశాలి కులస్తులే కాకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణ ప్రాయం గా త్యజించారని రాష్ట్ర సాధన కోసం 90 సంవత్సరాల మలి వయసులో దేశ రాజధాని ఢిల్లీ లో ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా ఆమరణ దీక్ష చేశారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన మహనీయుడు బాపూజీ అని మేయర్ కొనియాడారు. కార్యక్రమం లో కార్పొరేటర్ గుండేటి నరేందర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్, కుసుమ సతీష్, ఎలుగం సత్యనారాయణ, బాసాని శ్రీనివాస్, ఎలుగం చిన్న కొమురయ్య, చిప్ప వెంకటేశ్వర్లు, శామంతుల శ్రీనివాస్, గోరంటాల రాజు, గుండు కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- నాగయ్య పల్లె కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల రమణారెడ్డి
- పాడి గేదెల ఎంపిక ఎస్సీ కార్పొరేషన్ నిధులతో జరగలేదు
- విజయ డైరీ ఆధ్వర్యంలో, మహిళా సంఘాల ద్వారా పారదర్శకంగా ఎంపిక జరిగింది
- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి
- ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగలేదు
- మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జింక అశోక్



ఆత్మకూరు సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల రమణారెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు పూర్తిగా పారదర్శకంగానే జరిగాయని స్పష్టం చేశారు. ఇటీవల ప్రజాసంఘాల చైర్మన్ అని చెప్పుకుంటున్న మాదాసి సురేష్ గ్రామంలో అవినీతి ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. “నీకు నిజంగానే ధైర్యం ఉంటే సాక్ష్యాదారాలతో బయట పెట్టి నిరూపించుకోవాలి. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించకూడదు” అని రమణారెడ్డి సవాల్ విసిరారు. అంతేకాక, “పాడి గేదెల ఎంపిక ఎస్సీ కార్పొరేషన్ నిధులతో జరగలేదని, విజయ డైరీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా పారదర్శకంగా ఎంపిక జరిగింది” అని ఆయన స్పష్టం చేశారు. గతంలో అంబేద్కర్ విగ్రహం పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసి, ఇప్పటివరకు విగ్రహాన్ని ప్రతిష్టించని చరిత్ర సురేష్‌దేనని రమణారెడ్డి ఆరోపించారు. “బిజెపి, బీఆర్ఎస్ కార్యకర్తలతో గుప్త ఒప్పందాలు కుదుర్చుకొని ప్రజలను మభ్యపెట్టే వ్యక్తి, కాంగ్రెస్‌ను విమర్శించే స్థితిలో లేడు. ఇకపై నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జింక అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదాసి శిల్పా శ్రీనివాస్, గిన్నారపు భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ పోగుల సుగుణాకర్, మాదాసి ప్రవీణ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతి, యూత్ సభ్యులు మాదాసి నవీన్ మాధవ్, మాదాసి కౌశిక్, గుండాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావి తరాలకు ఆదర్శం

## - ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

పాలకుర్తి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) కొండ లక్ష్మణ్ భాపూజీ జీవిత కాలం అంతా కుల, వర్గ ప్రాంతీయ ఆధిపత్యాలకు వ్యతిరేక పోరాటాలతో కొన సాగిందని, దేశ స్వాతంత్ర ఉద్యమం తోపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని సందర్భంగా ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు మేడారపు సుధాకర్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈసంర్భంగా మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్య దర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాటబత్తిని రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం తెలంగాణకి అంకిత మయ్యిందని, వారిని తెలంగాణ జాతి పితగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, ఆయన గురించి భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా పాఠ్య పుస్తకాలలో ఆయన చేసిన సేవలు, త్యాగాలను పొందుపరుస్తూ ఆయన జీవిత చరిత్ర ను ముద్రి ంచి ప్రభుత్వం ఆయన కు నిజమైన నివాళి అర్పిం చాలని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమం ఉధృతి కోసం తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదిలాడని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం 97 ఏళ్ల వయసులో కూడా ఢిల్లీలో బాపూజీ చేసిన దీక్ష తెలంగాణ పోరాట చరిత్రలో లిక్కించదగిందని వారు అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిదురాల నాగన్న, వైట్ల పుండరీకుడు, పొన్నాల వీరయ్య, శ్రీధర్, ఈగ శ్రీను, రాజు, జిల్లా ప్రకాష్, శ్రీనివాస్, మార్గం సతీష్ లు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం బిఆర్ఎస్ నాయకులు



నర్సింహులపేట నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్. మృతురాలి కుటుంబానికి పరామర్శ మరియు ఆర్థిక సహాయం బీఆర్ఎస్ నాయకులు. ఆదివారం మండలంలోని జయపురం గ్రామానికి చెందిన రిపోర్టర్ కోల యాకయ్య తల్లి కోల మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, సుమారు నలభై ఐదు వెయ్యిల రూపాయల ఆర్థిక సహయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నెలకుర్తి నరసింహారెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి, జంపాల బిక్షమయ్య, జంపాల వెంకన్న, కసిరెడ్డి లింగారెడ్డి, పోశాల శ్రీనివాస్, రావుల శ్రీనివాస్, వీరబోయిన రమేష్, సురేష్, జాఫర్, చందు వినయ్, శ్రీశైలం, రాజేష్, వెంకట్ రెడ్డి, కేశవరెడ్డి, కలవల వెంకన్న, లచ్చిరెడ్డి, శేషయ్య, మందుల సుధాకర్ పరుశురాములు, ప్రసాద్, శివరాత్రి అయిలయ్య తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బచ్చన్నపేట సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు(టిబిఎన్ఆర్ కేఎస్) ధర్పల్లి చంద్రం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కార్మిక శాఖ మంత్రి వెంకటవివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలిచి లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో ఆరు లక్షల ఉండగా ఇప్పుడు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అలాగే లక్ష 30 వేల వేల రూపాయలను రెండు లక్షల రూపాయలుగా నటించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారి ప్రభుత్వానికి బచ్చన్నపేట మండలం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ,వారి వెంటే భవన నిర్మాణ కార్మికులను ఉంటామని, ఈ నిర్ణయంతో ఎన్నో కుటుంబాల జీవితాల్లో మరింత వెలుగు నిండుతుందని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డును కొనసాగించాలి అని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, దామర బాల నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి తుడుం రాజ్ కుమార్, టైల్స్ మండల అధ్యక్షుడు గంధమల్ల కృష్ణయ్య ,పెయింటర్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల మల్లేశం ,మండల నాయకులు కర్రె పర్వతాలు, మేకల ఆంజనేయులు, మేకల మల్లేష్ ,స్థానిక భాస్కర్, దేవరకొండ మల్లేశం, మెంబర్లు కొలుకూరి వెంకటయ్య, గొడుగు మల్లేశం, జెర్రిపోతుల భాస్కర్, వజ్రోజు వెంకటేష్, పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





జనగామ టౌన్ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య జనగాం పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఈరోజు పుల్లూరి రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం అతని భార్య లక్ష్మి కూతురు కుమారులు అర్చన అమర్నాథ్ మణికంఠ స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీంరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ఈరోజు పుల్లూరి రవీంద్రనాథ్ గారి జ్ఞాపకార్థం మహా అన్న సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదములు ప్రజలు యువత వారి వారి గ్రామస్థాయి మండల స్థాయిలో నిరాశ్రయులకు అనాధలకు నిరుపేదలకు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలిని తీర్చాలని ప్రజలకు యువత కు పిలుపునిచ్చారు .ఈ సేవా కార్యక్రమంలో జనగామఅమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, పండుగ నరేష్ బింగి నరసింహులు, కొత్తపల్లి బ్రదర్స్ సుధాకర్, ప్రకాష్ ,రాజు, విక్రమ్ ,గజ్జి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

- యంగ్ నవతరం యూత్ సభ్యులను అభినందించిన గ్రామస్తులు
- సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని బొడ్లాడ గ్రామస్తుల డిమాండ్





దంతాలపల్లి,సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలో బతుకమ్మ బండకు దారేది అని మహిళలు,గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈ నెల 19 సూర్యలో ప్రచురితమైన విషయం విధితమే.ఆదివారం గ్రామానికి చెందిన యంగ్ నవతరం యూత్ సభ్యులు స్వచ్ఛందంగా తెగిన సీసీ రోడ్డు వద్ద మహిళలు బతుకమ్మలను తీసుకుపోయే విధంగా మట్టితో కట్ట ఎక్కడానికి వీలుగా మెట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ కొండలమ్మ గుట్టకు మిషన్ భగీరథ వాటర్ సంపు ఏర్పాటు చేసి ఆ సంపు ద్వారా నాలుగు మండలాలకు నీళ్లను అందిస్తున్నారని,వాటర్ సంపు వద్దకు వెళ్లేందుకు,దాని పక్కన ఉన్న కొండలమ్మ చెరువు కట్ట వద్ద ఉన్న బతుకమ్మ ఘాట్ కు పోవడానికి వీలుగా గ్రామానికి చెందిన రైతుల వద్ద నుండి వ్యవసాయ భూములను కొంత మేరకు కొనుగోలు చేసి సుమారు కిలోమీటర్ కు పైగా సిసి రోడ్డు నిర్మించారు. ఆ రోడ్డుకు రెండు వైపుల పొలాలకు రైతులు,బతుకమ్మ ఘాట్ వద్దకు గ్రామ మహిళలు బతుకమ్మ పండుగ ఆట ఆడాలంటే బతుకమ్మ ఘాట్ బండకు చేరుకోవాల్సిందే. గత వర్షాకాలంలో వచ్చిన అతి భారీ వర్షాలకు రెండు చోట్ల సీసీ రోడ్డు తెగిపోవడమే కాకుండా మరొకచోట రోడ్డు కింద మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారిందని ,గ్రామానికి చెందిన సుమారు 40 శాతం మంది రైతులు రోడ్డు ద్వారా వ్యవసాయ పనులకు వెళ్తారని,అధికారులు వెంటనే స్పందించి బతుకమ్మ ఘాట్ వరకు రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని గ్రామ మహిళలు,రైతుల తరపున యూత్ సభ్యులు కోరారు.మహిళలు బతుకమ్మను తీసుకపోవడానికి కట్ట వద్ద స్వచ్ఛందంగా మరమ్మతులు చేసిన యంగ్ నవతరం యూత్ సభ్యులను గ్రామస్తులు, మహిళలు అభినందించారు.



## అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ





పాలకుర్తి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, సంగునూరు మధు, రామగిరి నాగరాజు,నాగమళ్ల సోమేశ్వర్,బోనగిరి కృష్ణమూర్తి, దొడ్డ శంకరయ్య మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిధంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,వెంకట్‌రాజ్, వాసవి పాల్గొన్నారు.

## పండగ వేళ ప్రత్యేక బస్సులు



జనగామ టౌన్ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య దసరా పండుగ సందర్భంగా జనగామ డిపో ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా నేటి నుండి 1వ తేది వరకు మొత్తం ప్రత్యేక బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది. మహాలక్ష్మి పథకం దృష్ట్యా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా జనగామ డిపో నుండి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. జనగామ డిపో నుండి రెగ్యులర్ గా నడిచే బస్సులతో పాటు 197 అదనపు ప్రత్యేక బస్సులు నడపబడును. ప్రత్యేక బస్సులు జనగామ నుండి ఉప్పల్ కి ఉప్పల్ నుండి జనగామ మరియు హనుమకొండకు దసరా సందర్భంగా బస్సులనునడపబడును. రద్దీని బట్టి ఇతర రూట్లలో అదనపు బస్సులు కూడా నడుపబడును. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ ఎస్ స్వాతి ఈ ప్రత్యేక బస్సులను వినియోగించుకోగలరని తెలిపారు

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు







## - ఆట పాటలతో మహిళల కోలాహలం

దంతాలపల్లి, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకునే ఇష్టమైన పండుగ బతుకమ్మ.పిల్లల నుంచి పెద్దల వరకు భక్తిశ్రద్ధలతో పెతరా అమావాస్య రోజు ప్రారంభమయ్యే ఎంగిలిపూల బతుకమ్మను ఆదివారం ఘనంగా నిర్వహించారు.పేదలకు వీలైనన్ని దానాలు చేయడం ద్వారా సుఖసంతోషాలు చేకూరుతాయని నమ్మకం.భాద్రపద బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు ఉన్న 15 రోజులు పితృపక్ష మహాలయంగా చెప్తారు.పెతరా అమావాస్య నుండి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లోని దేవాలయాల ఆవరణ, గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశంలో మహిళలంతా ఒకచోట చేరి 8 రోజుల పాటు జరుపుకుంటారు.తొమ్మిదోవ రోజు సద్దుల బతుకమ్మ వివిధ పిండి వంటకాలు చేసి అందరూ ఒకరికొకరు పంచుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల బాధ్యులు అవసరమైన ఏర్పాట్లను చేశారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమయ్యే ఈ పండగలో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆరాధిస్తారు. అందరూ ఒకచోట చేరి పాటలు పాడకుంటూ భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో పండగ. రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నన్ను బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పండగ జరుపుకుంటారు.

# సేవా లక్ష్యాలు నెరవేరాలంటే దైవ కృప అవశ్యం

## - బిఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి మధుర కిషోర్

హనుమకొండ, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య, సేవా లక్ష్యాలు నెరవేరాలంటే దైవ కృప అవశ్యమని భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) విశ్రాంత అధికారి పాములపర్తి మధుర కిషోర్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలో శ్రీ భద్రకాళి వీరభద్ర సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజు చేపట్టే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మధుర కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి నెల అమావాస్య నాడు అన్న ప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంగా భావించాలని,అమావాస్యలలోకెల్ల మహాలయ అమావాస్య చాలా ప్రాముఖ్యతతో కూడుకుందని, అలాంటి అమావాస్య నేడు రావడం పవిత్ర దినంగా భావించాలన్నారు. ఆ దైవానుగ్రహంతో భక్తి,ముక్తి,సామాజిక సేవా లక్ష్యాలు నెరవేరడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడుతాయాన్నారు. అన్నార్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం దైవ కృపేనని,కార్యక్రమాన్ని ముందుకు నడుపుతున్న వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు పిన్నా శివకుమార్ ను, తోటి నిర్వాహకులను కొనియాడారు. ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. సుమారు 600 మందికి అన్నప్రసాద వితరణ చేసారు. అన్న ప్రసాద వితరణలో డాక్టర్ సందీప్ రెడ్డి జిలేబి వితరణ చేయగా,చొల్లేటి శ్రీధర్, గౌరిశెట్టి ధనం అరటిపండ్లు వితరణ చేసారు.కార్యక్రమంలో పాత్రికేయులు వల్లాల వెంకటరమణ,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,నల్లా దిలీప్,రామ్ రాజ్, సురపనేని శ్రీధర్, రాధాకృష్ణ, పాములపర్తి కేశవ్ కుమార్, రామ్మోహన్, రాధాకృష్ణ,సామాజిక వేత్త సత్యనారాయణ రెడ్డి, చంద్రమోహన్,చొల్లేటి చంద్రశేఖర్, పాల్గొన్నారు.



# పరపతి సంఘం అధ్యక్షునిగా బిక్షపతి



పాలకుర్తి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన బాలాజీ పరపతి సంఘం 18వ వార్షికోత్సవం మహాజన సభ పాలకుర్తి మండల కేంద్రం లోని ప్రగతి విద్యా నిలయం లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ సుంకరి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా నంగునూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి నోముల సతీష్, సహాయ కార్యదర్శి తాళ్ళపల్లి రత్నాకర్, కోశాధికారి విశ్వనాదుల మోహణాచారి, గౌరవాధ్యక్షులు వీరమనేని వేంకటేశ్వర రావు, సలహా సంఘం సభ్యులుగా అనుముల వెంకటరెడ్డి, ఏం.కోదండ రామయ్య, సలేంద్ర శ్రీనివాస్, సలేంద్ర సోమన్న లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు సుంకరి బిక్షపతి మాట్లాడుతూ బాలాజీ పరపతి సంఘాన్ని సభ్యుల సహాయ సహకారాలతో ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు.

# జవాన్‌కు పరామర్శ

## - పారామిలటరీ మండల అధ్యక్షుడు అజ్మీరా రమేష్ నాయక్



దేవరుప్పుల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): సెప్టెంబర్ 11 ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా బార్సుల్ పోలీస్ స్టేషన్ పరిధి అడవుల్లో మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి తాడ్వాయి మండలం భూపతిపూర్ కు చెందిన సి.ఆర్.పి.ఎఫ్ 195 బెటాలియన్ కు చెందిన జవాన్ అలం మునేష్ తీవ్రంగా గాయపడి తన రెండు కాళ్లు తెగిపోయి ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆదివారం ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ మునేష్ ను పరామర్శించిన పారామిలిటరీ దేవరుప్పుల మండల అధ్యక్షులు అజ్మీరా రమేష్ నాయక్ తొర్రూర్ కు చెందిన ధరావత్ రాజు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్యంలో చేరాలనే తన కలను నెరవేర్చుకొని, దేశ సేవ కోసం తన రెండు కాళ్లు కోల్పోవడం సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ మునేష్ త్యాగానికి హ్యాట్సాఫ్ తెలుపుతున్నామని అన్నారు. మునేష్ త్వరగా కోలుకోవాలని డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు.

# గొప్ప సంఘ సంస్కర్త గురజాడ

## - నాశబోయిన విజయ్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబరు 21 సమాజంలోని దురాచాలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త గురజాడ వెంకట అప్పారావు నాశబోయిన విజయ్ అన్నారు.నవ యుగ వైతాళికుడు, మహాకవి, గుర జాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు, కన్యాశుల్కం, మూఢ నమ్మకాలు వంటి దురాచారాలను నిర్మూలించేందుకు గురజాడ విశేష కృషి చేశారన్నారు. రచయితగా, సాహితీకారుడిగా, హేతువాదిగా, అభ్యుదయకవిగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన రచనలు నేటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

## - ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పాలి
## - ఎంసిపిఐ(యు) లో చేరిన ప్రజాసంఘాల నాయకులు
## - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



చెన్నారావుపేట సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య..ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలక పార్టీలకు ప్రజా ఉద్యమాలతోనే గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ గోర్మియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న ప్రజాసంఘాల నాయకులు జన్ను రమేష్ అబ్బదాసి అశోక్ ముర్రి శ్రీనులకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం లేకపోగా అప్పుల కుప్పగా మారిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అందని ద్రాక్షగా మారాయని గత ప్రభుత్వాల వైఫల్యాలని ఎత్తిచూపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన సరైన విధంగా ఎరువులు అందించకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు సైతం సహకరించకక రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి ప్రజల అవస్థలు పడుతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని గొప్పగా చెప్పి ఆచరణలో కొద్దిమందికే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐక్య ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల నాయకులు శ్రీను మెతుకుపల్లి రాజిరెడ్డి అచ్చ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా బతుకమ్మ సంబురాలు



నడికుడ సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య నడికుడి మండలం ముస్తా లపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లుల కోసం ప్రత్యేకంగా "మన పండుగలు, సంస్కృతి సంప్రదాయాల వెనుక ఉన్న సైన్స్" అనే అంశంపై క్విజ్ పోటీని ఏర్పాటు చేశారు. సాంప్రదాయ పండుగల వెనుక దాగి ఉన్న శాస్త్రీయతను, పర్యావరణ పరిరక్షణలో వాటి ప్రాముఖ్యతను, ఆరోగ్య పరంగా కలిగే లాభాలను ఈ క్విజ్ ద్వారా చర్చించారు. పోటీలో తల్లులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ జ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బతుకమ్మ పండుగ ప్రాధాన్యత, సాంస్కృతిక వారసత్వం, ప్రకృతితో మన సంబంధం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ "మన పిల్లలు మాత్రమే కాదు, పెద్దవాళ్లు కూడా ఈ రకమైన కార్యక్రమాల ద్వారా పండుగల శాస్త్రీయ కోణాన్ని అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, శాస్త్రం రెండూ చేరవేయడం ముఖ్యమని" అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు అంజలి ప్రథమ, రమాదేవి ద్వితీయ బహుమతులు అందజేశారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పావని, సత్యపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ సంబురాలను మరింత ప్రత్యేకంగా మార్చారు.



# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

## - ఆట పాటలతో మహిళల కోలాహలం



కొడకండ్ల, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకునే ఇష్టమైన పండుగ బతుకమ్మ. పిల్లల నుంచి పెద్దల వరకు భక్తిశ్రద్ధలతో పెతరా అమావాస్య రోజు ప్రారంభమయ్యే ఎంగిలిపూల బతుకమ్మను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పేదలకు వీలైనన్ని దానాలు చేయడం ద్వారా సుఖసంతోషాలు చేకూరుతాయని నమ్మకం. భాద్రపద బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు ఉన్న 15 రోజులు పితృపక్ష మహాలయంగా చెప్తారు. పెతరా అమావాస్య నుండి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లోని దేవాలయాల ఆవరణ, గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశంలో మహిళలంతా ఒకచోట చేరి 8 రోజుల పాటు జరుపుకుంటారు. తొమ్మిదోవ రోజు సద్దుల బతుకమ్మ వివిధ పిండి వంటకాలు చేసి అందరూ ఒకరికొకరు పంచుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల బాధ్యులు అవసరమైన ఏర్పాట్లను చేశారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమయ్యే ఈ పండగలో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆరాధిస్తారు. అందరూ ఒకచోట చేరి పాటలు పాడకుంటూ భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో పండగ. రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నన్ను బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పండగ జరుపుకుంటారు.

# అమావాస్య అన్న ప్రసాద వితరణ



దేవరుప్పుల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్న వితరణ కార్యక్రమాన్ని ఆదివారం దేవరుప్పుల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైంది, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కన్న అన్న ప్రసాద వితరణ గొప్పదని అన్నారు. పది మందికి అన్నప్రసాద వితరణ చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని ఆర్యవైశ్యుల సహకారంతో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షుడు ఇరుకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కోశాధికారి యామ సంతోష్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య బెలిదే నరసయ్య గజ్జి సోమయ్య శ్రీరంగం నర్సయ్య శ్రీరంగం సందీప్ మాశెట్టి గౌతం సురేష్ మల్లికార్జున్ బుక్క శ్రీధర్ ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



నల్లబెల్లి, సెప్టెంబర్ 21, మేజర్ న్యూస్ సూర్య, మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు, నందిగామ గ్రామంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకునే ఇష్టమైన పండుగ బతుకమ్మ. పిల్లల నుంచి పెద్దల వరకు భక్తిశ్రద్ధలతో పెతరా అమావాస్య రోజు ప్రారంభమయ్యే ఎంగిలిపూల బతుకమ్మను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పేదలకు వీలైనన్ని దానాలు చేయడం ద్వారా సుఖసంతోషాలు చేకూరుతాయని నమ్మకం. భాద్రపద బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు ఉన్న 15 రోజులు పితృపక్ష మహాలయంగా చెప్తారు. పెతరా అమావాస్య నుండి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. ఆయా గ్రామాల్లోని దేవాలయాల ఆవరణ, గ్రామంలోని ముఖ్యమైన ప్రదేశంలో మహిళలంతా ఒకచోట చేరి 8 రోజుల పాటు జరుపుకుంటారు. తొమ్మిదోవ రోజు సద్దుల బతుకమ్మ వివిధ పిండి వంటకాలు చేసి అందరూ ఒకరికొకరు పంచుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల బాధ్యులు అవసరమైన ఏర్పాట్లను చేశారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమయ్యే ఈ పండగలో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆరాధిస్తారు. అందరూ ఒకచోట చేరి పాటలు పాడకుంటూ భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో పండగ. రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నన్ను బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరోరోజు అలిగిన బతుకమ్మ, ఏడోరోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పండగ జరుపుకుంటారు.



# మొదలైన పూల పండుగ

- పూలనే దైవంగా కొలిచే బృహత్కరమైన పరిణామం
- అంగరంగ వైభవంగా ఆడపడుచుల పూల పండుగ
- ఒక్కొక్క పువ్వేసి చందమామ అంటూ ఆడపడుచుల కోలాటాలు
- ఎంగిలిపూల అమావాస్యతో మొదలైన బతుకమ్మ పండుగ

పెద్దవంగర, సెప్టెంబర్ 21, (సూర్య న్యూస్) సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమైన, పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై 9 రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగుస్తుందని రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. అమావాస్యకు ఒకరోజు ముందు పూలు తెచ్చి నీళ్ళ చల్లి అమావాస్య రోజున అన్నం తిన్న తర్వాతనే బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మగా పేరు వచ్చిందని అంటే పూలు ఒకరోజు నిద్రపోవడం వలన ఎంగిలిపూల బతుకమ్మ అని అంటారు. ఎంగిలిపూల అమావాస్య రోజున పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలైంది.





## జోరు వానను సైతం లెక్కచేయని మహిళలు



కొడకండ్ల,సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకలు వానదేవుడు ఆగ్రహం భాద్రపదం మాసం అమవాస్య రోజున జరుపుకునే మహిళలకు ఇష్టమైన బతుకమ్మ పండుగ వేడుకలు మండలంలో అంగరంగ వైభవం జరిగాయి. తెలంగాణ ఆడపిల్లు ఎంతో ప్రీతి పథం తో జరుకునే బతుకమ్మ పండగ మొదటి రోజు పెదరామస బతుకమ్మ తోపాటు 9వ రోజు సద్దుల బతుకమ్మ తో ముగించే పండగ,తంగేడు పూవ్వుతోపాటు ప్రకృతి లో దొరికే ప్రతి పూవ్వును తీసుకొని పేర్చీ గౌరమ్మ తో బతుకమ్మ ను గ్రామ చెరువు గట్టు వద్ద, గ్రామ సవ్వడి వద్ద మహిళా సామూహిక గౌరమ్మ త్యాగంల గూర్చి పల్లె పాటలు పాడారు. ఆడ బిడ్డ లు బతుకమ్మ పండగ ప్రారంభించిన పది నిమిషాలకె కుండ పోత వర్షం రావడం తో వెంటనే బతుకమ్మ ను నిమజ్జనం చేసి వర్షం లో తడీసీ వెల్లారు. బతుకమ్మ ను వేధిక దగ్గరికి తీసుకరాణి మహిళాలు ఇంటి నుండి నేరుగ చెరువులో వదిలేశారు.

## శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



కేసముద్రం,సెప్టెంబర్ 21: శ్రీ మాత వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ వాసవి మిత్ర మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన శ్రీ దేవి శరన్నవరాత్రి షోడశ (16వ) వార్షిక ఉత్సవాలు ఈనెల 22 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో ఉత్సవ నిర్వాహకులు సుమారు 30 మంది భక్తులు నేడు వరంగల్ లోని శ్రీ భద్రకాళి ఆలయం లో భవాని దీక్ష ధారణ చేయడం జరిగింది. ఈ ఉత్సవాల నిర్వహణే ధ్యేయంగా తీసుకున్న ఈదీక్ష ఈనెల 21 ఆదివారం తో ప్రారంభమై అక్టోబర్ 2వ తేదీన విజయదశమి రోజుతో ముగియనుంది. అక్టోబర్ 3వ తేదీన అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర కేసముద్రం లో పూర్తి చేసుకొని విజయవాడ లోని కృష్ణా నది లో అమ్మవారి నిమజ్జనం అనంతరం ఈ దీక్ష విరమణ చేయడం జరుగుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నవరాత్రులలో జరిగే విశేష పూజల్లో పాల్గొన వలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం చంద్రన్ కుమార్, వోమ సంతోష్, మాలె రవి, సామ ప్రకాశ్, రాపోలు శ్రీనివాస్, భోగోజు వేణుగోపాల్, రాపాక కుమారస్వామి, కముటం శ్రీనివాస్, ఉమేష్, శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ప్రతిష్టాపనకు రావాలని సమ్మి గౌడ్ కు ఆహ్వానం



కేసముద్రం,సెప్టెంబర్ 21: కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామం బొడ్రాయి దగ్గరలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ నవరాత్రి ఉత్చావాల్లో భాగంగా సోమవారం చేపట్టనున్న అమ్మవారి ప్రతిష్టాపనకు హాజరుకావాలని యూత్ సభ్యులు కోరగా కాంగ్రెస్ మండల నాయకులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఆహ్వానం మేరకు హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ... దుర్గాదేవి ప్రతిష్టాపనలో నన్ను భాగస్వామిని చేసి పూజలలో పాల్గొనే అవకాశం కల్పించినం దుకు యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ, అదే విధంగా తాళ్ళపూస పల్లి గ్రామ ప్రజలందరికీ దేవి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ యూత్ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంగ సురేందర్,వల్లాల రాజేందర్,మాదా సతీష్,నరేటి వేణు, మెంచు మునేష్, వల్లాల శ్రావణ్,తీగల మనోజ్, గుండు ఉదయ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బతుకమ్మ పండుగ వేడుకలు



## అంబరాన్నింటిన ఎంగిలిపూల పూల బతుకమ్మ పండుగ..

కేసముద్రం,సెప్టెంబర్ 21: కేసముద్రం మున్సిపాలిటీ తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ పురస్కరించు కొని మహిళలు,పిల్లలు వేకువ జాముననే మేల్కొని తంగేడు, గునుగు,చేమంతి,బంతి, రుద్రాక్ష తో పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజా మందిరం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, పిల్లలు బతుకమ్మలను చేబూని కుటుంబ సమేతంగా బయలుదేరి ఆయా గ్రామాల శివారులో ఉన్న చెరువుల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానం వద్ద, దేవాలయాల వద్ద బతుకమ్మలను ఓచోట పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ కోలాటం వేశారు. ఈ సందర్భంగా బియ్యం, నువ్వుల పిండితో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి ఒకరికి ఒకరు తమలపాకులు,తులసి ఆకులు,పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు. కాగా బతుకమ్మ పండుగ వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.







## లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయండి

### - లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ నాయకులు గుగులోతు రవినాయక్



కురవి సెప్టెంబర్ 21,మేజర్ న్యూస్ (సూర్య): సెప్టెంబర్ 28 న మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరగనున్న లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీకి బంజారా సమాజం ఐక్యంగా తరలిరావాలని లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జే ఏ సీ నాయకులు గుగులోతు రవినాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కురవి మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడారు.ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే ప్రయత్నాలను తిప్పికొట్టేలా ఈ ర్యాలీ లో ఐక్యతను ప్రదర్శించాలని ఆయన అన్నారు. అనంతరం మహా ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో జే ఏ సి నాయకులు రాజునాయక్,బోడ శ్రీను నాయక్, బోజ్యానాయక్ ,భీమ నాయక్, వెంకన్ననాయక్, నందులాల్,లక్ష్మణ్ ,రాము,రమేష్ ,సూర్య ,అమ్రి,మల్చూర్ పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన ఎంగిలిపూల పూల బతుకమ్మ పండుగ

### నెల్లికుదురులో అంగరంగ వైభవంగా బతుకమ్మ





నెల్లికుదురు,సెప్టెంబర్ 21: నెల్లికుదురు మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద అంబారా నటిన సంబరాలు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ పురస్కరించు కొని మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలనుపేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, పిల్లలు బతుకమ్మలను పట్టు కొని కుటుంబ సమేతంగా బయలుదేరి ఆయా గ్రామాల శివారులో ఉన్న చెరువుల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానం వద్ద, బతుకమ్మలను ఓచోట పేర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుతూ కోలాటం వేశారు.. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రమేష్ బాబు,పంచాయతీకార్యదర్శి వేద రాజేష్ పర్యవేక్షించారు.

## నెట్ బాల్ సెలక్షన్స్ ప్రారంభించిన ఎస్ఐ



కేసముద్రం, సెప్టెంబర్ 21: 8వ రాష్ట్రస్థాయి సీనియర్స్, జూనియర్స్ స్త్రీ, పురుషుల విభాగంలో మహబూబాబాద్ జిల్లా జట్టు సెలక్షన్స్ కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజు ప్రారంభించారు. నెట్ బాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు వేం వాసుదేవ రెడ్డి అధ్యక్షతన ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగిన ఈ ఎంపికలకు ముఖ్య అ తిథిగా ఎస్ఐ మురళీధర్ రాజ్ హాజరై మాట్లాడు తూ.. క్రీడాకారులు నెట్ బాల్ లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ అధ్యక్షుడు వేం వాసుదేవారెడ్డి క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ.. నెట్ బాల్ సెలక్షన్స్ పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన జిల్లా జట్టును ఎంపిక చేస్తారని తెలిపారు. మన జిల్లా జట్టు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం దక్కించుకోవాలని సూచించారు. వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు ఈ సెలక్షన్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ సురేష్, పెటాటీస్ జిల్లా అధ్యక్షులు కొప్పుల శంకర్, నెట్ బాల్ సహాయ కార్యదర్శి చెడుపల్లి ఎలేందర్, కే రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



బచ్చన్నపేట సెప్టెంబర్ 21మేజర్ న్యూస్( సూర్య) బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ పురస్కరించు కొని మహిళలు,పిల్లలు వేకువ జాముననే మేల్కొని తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజా మందిరం వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు, పిల్లలు బతుకమ్మలను కుటుంబ సమేతంగా బతుకమ్మలను ఓచోట పేర్చి బతుకమ్మ పాటలు పాడారు, ఈ సందర్భంగా బియ్యం, నువ్వుల పిండితో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి ఒకరికి ఒకరు పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చి పుచ్చుకున్ని చాలా సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి చైతన్య రెడ్డి, రాధమ్మ, మౌనిక, కనక లక్ష్మి, లక్ష్మి,స్వరూప, సంధ్య, నవనీత, లావణ్య, సరోజన, విజయలక్ష్మి, చంద్రకళ, చంద్రమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి




కేసముద్రం,సెప్టెంబర్ 21: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు 2023 లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 584 మండలాల బస్సుయాత్ర ఆదివారం కేసముద్రం మండలం చేరుకోగా కేసముద్రం మండల ఉద్యమకారులు ఘనంగా స్వాగతం తెలిపారు. ముందుగా చిన్న రాష్ట్రాల ప్రధాత డా. బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ బస్సుయాత్రను ఉద్దేశించి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం స్థాపించి 8 సంవత్సరాలు అయిందని, నాటి నుండి ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసినామని, తద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమ కారుల అంశాన్ని పొందుపరచడానికి కృషి చేశామని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాలు ఇంటి స్థలము, జార?ండ్ తరహాలో నెలకు 25000 రూపాయల పెన్షన్ సౌకర్యం, ఉద్యమ కారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పరచాలని, ఉద్యమ కారుల కొరకు ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమ కారులకు 20 శాతం వాటా కల్పించాలని, ఉద్యమకారులకు బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఇట్టి హామీలు స్థానిక సంస్థల ఎన్నికల లోపు నెరవేర్చాలని లేకుంటే ప్రతి ఎన్నికలలో ఉద్యమకారుల తరపున అభ్యర్థిని పోటీ చేయిస్తామని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము, పెన్షన్ సౌకర్యములు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ పోరాటం చేస్తూ ఉంటే 2001లో స్థాపించబడిన టిఆర్ఎస్ తెలంగాణ కొరకే ఏర్పాటై 14 సంవత్సరముల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వము 10 సంవత్సరములు పాలించినను ఉద్యమకారుల గురించి పట్టించుకోకపోవడంచే నిరాశ నిస్పృహలకు గురైన ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన మేనిఫెస్టోకు ఆకర్షితులమయ్యామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల గూర్చి పట్టించుకోకపోవడం బాధాకరం అని తెలిపారు. టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేందుకు 584 మండల కేంద్రాలలో బస్సుయాత్ర చేపట్టి శ్రమిస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి పూర్వ కన్వీనర్ మోడెం రవీందర్ గౌడ్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, దార్ల రామ్మూర్తి, పింగిళి శ్రీనివాస్, మహ్మద్ అంకూస్, కొలిపాక వెంకన్న, తుంపిల్ల వెంకన్న, కూన భద్రాద్రి, కర్పూరపు మురళి, మామిడాల శ్రీనివాస్, అశోక్ స్టాలిన్, మంద భాస్కర్, ఏల్పుకొండ మధుకర్, మహ్మద్ నబిసాబ్, జనిగల సామల నర్సయ్య,బాలు మోహన్, వేం నరసింహా రెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, మాందాటి ఆంజనేయులు, గాండ్ల మలేంద్రం, వాంకుడోతు సూర్య, నాగనబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

- పూలనే దైవంగా కొలిచే బృహత్కరమైన పరిణామం
- అంగరంగ వైభవంగా ఆడపడుచుల పూల పండుగ
- ఒక్కొక్క పువ్వేసి చందమామ అంటూ ఆడపడుచుల కోలాటాలు
- ఎంగిలిపూల అమావాస్యతో మొదలైన బతుకమ్మ పండుగ

పాలకుర్తి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య) సృష్టిలో పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమైన, పూలను ఆరాధ్య దైవంగా కొలుచుకుంటూ ఆడపడుచులందరూ ఎంతో పవిత్రతో తొమ్మిది రోజులు జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని పెద్దలు చెప్తారు. దేవీ నవరాత్రులకు ఒక్కరోజు ముందు అనగా అమావాస్యతో మొదలై 9 రోజులు సద్దుల బతుకమ్మతో పండుగ ముగుస్తుందని రాష్ట్రంలో ఎంతో విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. అమావాస్యకు ఒకరోజు ముందు పూలు తెచ్చి నీళు చల్లి అమావాస్య రోజున అన్నం తిన్న తర్వాతనే బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మగా పేరు వచ్చిందని అంటే పూలు ఒకరోజు నిద్రపోవడం వలన ఎంగిలిపూల బతుకమ్మ అని అంటారు. ఎంగిలిపూల అమావాస్య రోజున పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. పాలకుర్తి మండల కేంద్రంలో మరియు మండలంలోని అన్ని గ్రామాలలోని ఆడపడుచులందరూ తీరొక్క రంగు పూలను పేర్చి బతుకమ్మగా మార్చి, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ డీజే పాటలతో ఆటపాటల నడుమ బతుకమ్మ పండుగ మొదలైంది. చిన్నారులు చిన్ని చిన్ని బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా బియ్యం, నువ్వుల పిండితో తయారు చేసిన ప్రత్యేక నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం మహిళలు బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేసి ఒకరికి ఒకరు తమలపాకులు,తులసి ఆకులు,పసుపు కుంకుమలతో వాయనం ఇచ్చి పుచ్చుకున్నారు. కాసేపు వర్షంలో తడుస్తూ కూడా ఉత్సాహంగా జోష్ తగ్గకుండా మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకొన్నారు. కాగా బతుకమ్మ పండుగ వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పాలకుర్తి మండల కేంద్రంలో నీ చెరువు వద్ద మహిళలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి పర్యవేక్షించారు.





# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

- మండల వ్యాప్తంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు
- ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు, యువతులు, చిన్నారులు





దేవరుప్పుల సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): 'ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం ఆయా గ్రామాల కూడళ్లు, వాగు పరివాహక ప్రాంతాలలో, ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటే క్రమంలోనే వరుణ దేవుడు కరుణించి కుండపోత వర్షాన్ని కురిపించాడు. ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలకు కొంత వరకు అంతరాయం ఏర్పడినా వర్షాలు కురవక అల్లాడుతున్న రైతన్నల పాడిపంటలు సమృద్ధి చెందుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కాసేపు వర్షంలో తడుస్తూ కూడా ఉత్సాహంగా జోష్ తగ్గకుండా మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకొన్నారు.

# సంబరంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

- భారీగా తరలివచ్చిన మహిళలు...
- తొలి బతుకమ్మ సంబరాలు...



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్):– జనగామ జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాలు అంబరానంటాయి. తొలి బతుకమ్మ వేడుకలకు జనగామ ముస్తాబయింది. జిల్లా కేంద్రంలో స్థానిక విలాస్ నగర్ లో అందంగా తీర్చిన బతుకమ్మలను మహిళలు పెద్ద ఎత్తున వెళ్లి ఒకచోట పెట్టి బతుకమ్మలు ఆడారు. ఒకే సి పోవేసి చందమామ అంటూ మహిళలు తమ హిందూ సాంప్రదాయ ప్రకారం ఆచారాన్ని ప్రారంభించారు. ఈ పండగ ప్రతి సెప్టెంబర్ మాసంలో వచ్చే ఈ పండగకు మహిళలు ఎంతో సంతోషంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారు. ఇలా తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ వేడుకలకు ముస్తాబయింది. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం స్థానాలు ఆచరించి బతుకమ్మ పూలు తీసుకొచ్చి అందంగా పేర్చి బతుకమ్మను ఆటలాడరు .చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ ఈ పండుగను జరుపుకున్నారు.



# ఆత్మకూరుకు చేరిన బస్సుయాత్ర

- తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులపై కమిటీ ఏర్పాటు చేయాలి
- సీమ శ్రీనివాస్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్రఅధ్యక్షులు
- రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మియా చిరు



ఆత్మకూరు సెప్టెంబరు 21, మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ బస్సు యాత్ర ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారి స్థితిగతులపై రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఉద్యమకారులకు ఇంటి స్థలం ఉచిత బస్సు సౌకర్యం రైలు సౌకర్యం కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని సరియైన స్థానం కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉద్యమకారుల ఆదుకొని ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలలో ఉద్యమకారులకు 25% కేటాయించి ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఇరుషడ్ల సదానందం, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎండి బాబు మియా (చిరు ),సీనియర్ నాయకులు రాయరాకుల రవీందర్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ రజనీకర్ , పసుల లక్ష్మీనారాయణ ,దామెర కుమారస్వామి, తదితరులు ఆత్మకూర్ దామెర రెండు మండలాల ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేశారు. దామర మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొన్నారు ఆత్మకూరు మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొన్నారు. , మంద రవి, బూర దశరథం, పసుల లక్ష్మీనారాయణ, పెరుమాండ్ల స్వామి, జన్నారపు బిక్షపతి, అగ్రంపాడు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు .



# బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయానికి, స్త్రీ శక్తికి ప్రతీక

## - పింగిలి స్వరూప



గూడూరు సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి శ్రీ శక్తికి ప్రతీక అని పింగిలి స్వరూప అన్నారు ఆదివారం రోజున బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మండల కేంద్రంలోని నరసింహస్వామి ఆలయంలో ఎంగిలిపూల బతుకమ్మలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అరవింద హైస్కూల్ కరస్పాండెంట్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పింగిలి స్వరూప శ్రీనివాస్ లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అత్యంత వైభవపీతంగా నిర్వహించుకునే ఇష్టమైన పండుగ అని ఈ పండుగ ప్రధానంగా ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులు జరుపుకునే పూల పండుగ అని ఈ పండుగలో ప్రతి రోజుకు ఒక ప్రత్యేకమైన పూల బతుకమ్మ జరుపుకోవడం జరుగుతుందని ఎంగిలి పూల బతుకమ్మ (మొదటి రోజు) ఈ రోజు బతుకమ్మ పండుగ ఆరంభం అవుతుందని ఈరోజు ఇంటి అంగిళ్లను శుభ్రం చేసి, మొదటిసారిగా చిన్న బతుకమ్మను తయారు చేస్తారని పండుగకు ఆహ్వానం లాంటిదని తొమ్మిదవ రోజు – సద్దుల బతుకమ్మ ఇది బతుకమ్మలో అతి ముఖ్యమైన రోజు అని(సద్దులు) నైవేద్యం. బతుకమ్మలను నీటిలో పాకాల వాగులో నిమజ్జనం చేస్తారనిబతుకమ్మ పండుగ బతుకమ్మ అంటే “బతుకు అమ్మ” స్త్రీలకు జీవనాధారం, శక్తి.పండుగలో పువ్వులు ప్రధాన పాత్ర పోషిస్తాయి. తెలంగాణలో లభించే 8–9 రకాల పూలతో బతుకమ్మ అలంకరిస్తారు (గన్నేరు, గుమ్మడి, తంగేడు, ఎగిరి, బంటిపూలు, కాశిరాములు పూలు ఉపయోగిస్తారని స్త్రీలు సాయంత్రం గుమికూడి, బతుకమ్మ చుట్టూ నృత్యం పాటలుపాడుకుంటారని ఈ పండుగ స్త్రీల ఐక్యత, భక్తి, ప్రకృతిపట్ల గౌరవానికి ప్రతీక. అని వారన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

### - ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 21మేజర్ న్యూస్):– జనగాం పట్టణంలో గుండ్లగడ్డ కిష్ట భావి 28 వార్డ్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద అమావాస్య ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాలు మొదలైనాయి వార్డ్ మహిళలు పిల్లలు పెద్దలు ప్రతి ఇంటింటి నుంచి ఎంగిలిపూలు బతుకమ్మను తీసుకొని ఆలయం వద్దకు వేచేసి ఒకటేసి పువ్వువేసి చందమామ అంటూ ఆడపడుచుల ఆటపాటల కోలాటాలతో సంబరాలతో చేతుల చప్పట్లతో టపాకాయలతో సంబరాలు అంబరాన్ని అనిపించాయి రంగురంగుల బతుకమ్మను తీసుకొని పిల్లల డాన్సులతో ఆనందించారు,

## కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షుడిపై దాడి

### - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 21. బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రినివాసు రెడ్డి పై ఆదివారం బస్ స్టాండ్ సెంటర్ సమీపంలోని బయ్యారం డిసిసి బ్యాంక్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ప్రోత్బలంతో ఐదుగురు వ్యక్తులు తిరుమల చంద్రారెడ్డి , వేల్పుల శ్రీనివాసు, మంద నాగరాజు, వెంకట పతి మరికొంత మంది కలిసి దాడి చేసినట్లు వారు తెలిపారు. దాడి విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులో తీసుకొచ్చినట్లు సమాచారం. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సమాచారం దీనిపై డిఎస్ప తిరుపతిరావును వివరణ కోరగా దాడి చేసిన విషయం సమాచారం తెలియ వచ్చిందని, వెంటనే మా సిబ్బందిని పంపించామని బాధ్యులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ పండగ



ఆత్మకూరు సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం మహిళా మణులు బతుకమ్మ మొదటి రోజైనా ఎంగిలిపూల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పేర్చుకొని పూల పండగను ఉత్సాహంగా ప్రారంభించారు. ఆడపిల్లలు, యువతులు, వయోవృద్ధ మహిళలు అందరూ కలసి రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి సాంప్రదాయ గీతాల మధ్య నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు సమూహాలుగా చేరి పూలతో తయారు చేసిన బతుకమ్మ చుట్టూ పాడుతూ, ఆడుతూ, పూల పండుగకు నాంది పలికారు. పండగ వాతావరణంలో గ్రామాలు కిక్కిరిసి, ప్రతి మూలలో బతుకమ్మ పాటల శ్రావ్యత నిండిపోయింది.గ్రామ పెద్దలు, యువతులు కలిసి సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఊరంతా పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. భక్తిశ్రద్ధలు, ఉత్సాహం, ఈ పూల పండుగకు కుటుంబాలంతా హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

# కనుమరుగైన రాష్ట్ర పుష్పం తంగేడు



మల్లంపల్లి సెప్టెంబర్ 21(మేజర్ ను సూర్య): బతుకమ్మకు తంగేడు పువ్వుకు విడదీయరాని బంధం తెలంగాణ సంస్కృతిక ప్రతీక తంగేడు పువ్వు అడవి తంగేడు స్థానాన్ని ఆక్రమించిన సింగి తంగేడు మొక్కల పరిరక్షణపై దృష్టి పెట్టాలన్న వృక్ష శాస్త్ర నిపుణులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక తంగేడు పువ్వు బంగారు వర్ణంలో ఉండే ఈ పుష్పం బతుకమ్మ తయారీలో ప్రత్యేకత కలిగి ఉంటుంది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తంగేడు పువ్వును రాష్ట్ర పుష్పంగా ప్రకటించిన కానీ ఇప్పుడు ఆ పుష్పం కనిపించకుండా పోతుంది అడవి తంగేడు స్థానంలో సింగి తంగేడు ప్రత్యక్షం అవుతుంది హరితహారంలో భాగంగా నాటిన సింగి తంగేడు అడవి తంగేడు స్థానాన్ని ఆక్రమిస్తుంది గతంలో బీడు భూముల్లో విరివిగా పెరిగిన తంగేడు ప్రస్తుత పరిస్థితుల్లో అంతరించి పోతుండడంపై బాధాకరమైన విషయం ఈ కారణాలతో కనిపించని తంగేడు పువ్వు తెలంగాణ తంగేడు పువ్వుకు చాలా విశిష్టత ఉంది తంగేడు మొక్క చూడటానికి చాలా అందంగా ఉండే బంగారు రంగులో ఉండే పువ్వులు గుత్తులుగా పూస్తాయి తంగేడు కొమ్మలు చివరన పెరుగుతూ తొలకరి వర్షాలతరువాత పెరుగుతాయి తంగేడు పువ్వులతో బతుకమ్మను పేర్చి మహిళలు తొమ్మిది రోజులపాటు పండుగ జరుపుకుంటారు కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తంగేడు మొక్కలు కనిపించకుండా పోతున్నాయి ప్రధానంగా చిత్తడివిలో పెరిగే తంగేడు రియల్ ఎస్టేట్ ప్రభావం అడవుల నరికివేత ఇలా ఏ కారణం ఏదైనా తంగేడు కనిపించడం లేదు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక 2014 సంవత్సరంలో తంగేడు పువ్వును రాష్ట్ర పుష్పంగా ఆమోదించారు తంగేడు పువ్వులు లేకుంటే బతుకమ్మకు పరిపూర్ణత రాదు అడవి తంగేడు స్థానంలో హరితహారం లో పెంచిన హైబ్రిడ్ సింగి తంగేడు మొక్క వచ్చి చేరింది దీనిని గుర్తించని కొందరు పట్టణవాసులు హైబ్రిడ్ తంగేడును బతుకమ్మ తయారీలో వాడుతున్నారు 9 రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగలు గూనుగు పూలు బంతిపూలు చామంతి పువ్వులు అల్లిపూలు వంటి ఎన్నో పూలతో పాటు తంగేడు పూలు లేకుంటే బతుకమ్మకు పరిపూర్ణత రాదనే నమ్మకం అందుకే పూలతో దేవున్ని కొలిస్తే పూలనే కొలిచే పండుగ బతుకమ్మగా చెబుతారు ఇలాంటి బతుకమ్మ సమయంలో వాడాల్సిన తంగేడు పువ్వు ప్రస్తుతం కనుమరుగై పోతుండడంతో రైతులు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలతో పెనవేసుకున్న తంగేడును కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది గతంలో బీడు ఉండే భూముల్లో బీటీ పత్తి సాగు వ్యవసాయ విస్తరణ పెరగటం గడ్డి మందు అధికంగా వినియోగం కారణంగా తంగేడు కనిపించకుండా పోతుందని వృక్షశాస్త్ర నిపుణులు తెలిపారు క్షేత్రస్థాయి లో తంగేడు మొక్కల సంఖ్య ఆందోళన రేకెత్తిస్తుందని తెలిపారు తంగేడు ఔషధ గుణాలతో పాటు సంస్కృతికంగాను తెలంగాణలో ప్రత్యేకస్థానం ఉంది మల్లన్న పట్నాల సమయంలో వాడే పచ్చ రంగులో(తంగేడు ఆకులను ఎండబెట్టి నూరి పచ్చ పిండిని వాడుతారు)తంగేడును ఔషధంగా కూడా వాడుతారు సంస్కృతికంగాను ప్రజలతో పెనవేసుకున్న తంగేడు పువ్వులు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వాదన ఉంది హరితహారం మహోత్సవంలో ఎక్కువగా తంగేడు మొక్కలను నాటాలని వృక్షశాస్త్ర నిపుణులు కోరుతున్నారు.



## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

రాయపర్తి,సెప్టెంబర్ 21(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు ఆదివారం ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు ఇప్పుడే కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ఇంచార్జి గాదె రవీందర్ రెడ్డి,ఖిఖు ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,ఐత కుమార్,గుడ్ల గురునాథం, పెద్దగోళ్ళ రాజు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కుంట రాంబాబు, బల్లెం యాదగిరి, పిరని వెంకన్న, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, పిరని రవీందర్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుని సతీమణి మల్కా కమలమ్మ మృతి

### పూలమాలలతో నివాలర్పించిన పిఏసిఎస్ చైర్మన్ మొండయ్య



మల్హార్, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ మాజీ సర్పంచ్, స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ మల్కా తిరుపతయ్య సతీమణి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు తల్లి మల్కా కమలమ్మ మృతి చెందగ తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆదివారం అంత్యక్రియలకు హాజరై మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

జఫర్ గడ్, సెప్టెంబర్ మేజర్ న్యూస్ సూర్య: తొలిరోజు బతుకమ్మ శోభ ఉట్టిపడింది. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాలలో ఊరూ వాడా రంగురంగుల పూలను ఒద్దికగా పేర్చి బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడుతున్నారు. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు





ఆహ్లాదంగా సాగుతున్నాయి. తీరొక్క పూలతో అందంగా తీర్దిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు. తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిస్తూ, పాటలతో ప్రస్తుతిస్తూ పరవశించిపోతారు. 9 రోజుల ఈ వేడుకలో తంగేడు, జిల్లేడు, గునుగు, బంతి, చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి. బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక 'శక్తి ఉపాసన'గా, ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు.



# విచ్ఛిన్నకర వ్యక్తులకు ఎవరి మద్దతు లేదు



### నేటి టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ లేదు

### సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలి

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండారి రాజు

### ప్రధాన కార్యదర్శి మార్క మురళీకృష్ణ

భూపాలపల్లి, టౌన్ ,సెప్టెంబర్21 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లాలో కొందరు విచ్ఛిన్నకర వ్యక్తులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పై కుట్ర పన్ని విచ్ఛినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండారి రాజు ప్రధాన కార్యదర్శి మార్క మురళీకృష్ణ౹లు అన్నారు . ఆదివారం వారు మాట్లాడుతూ ఈ నెల 7న ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ జరిగిందని,పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నిక కూడా జరిగిందని.గతంలో యూనియన్ ను ఏ మాత్రం పట్టించుకోని కొందరు తమ స్వప్రయోజనాల కోసం సంఘాన్ని వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు జర్నలిస్టుల సమస్యలను,సంఘం అభివృద్దిని పట్టించుకోకుండా సంఘాన్ని బలహీన పర్చిన వారే నేడు సంఘం నాయకత్వం తమకే కావాలంటూ కుట్రలు చేస్తున్నారని. ఒకే పత్రికకు చెందిన వారు యూనియన్ తమదంటూ తప్పుడు ప్రచారం చేస్తూ, మహాసభ పేరుతో మభ్యపెట్టి వసూళ్ళకు తిరుగుతున్నారని ఈ చర్యలను ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు,సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్దంగా యూనియన్ బలోపే తానికి కృషిచేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు.అందులో భాగంగానే గతంలోనే భూపాలపల్లి జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ,కమిటీ ఎన్నిక జరిపించడం జరిగిందని. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణం లో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచన,సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్ధితో సంఘాన్ని చీల్చేందుకు నేడు 22 న మళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నారు. విచ్ఛిన్నకర వ్యక్తుల చేస్తున్న చర్యలకు జిల్లాలోని జర్నలిస్టుల మద్దతుగానీ, ప్రజాప్రతినిధుల, అధికారుల మద్దతు గానీ లేదని. కేవలం రాష్ట్ర,జిల్లా సంఘంలోని ఒక పత్రికకు చెందిన కొద్ది మంది జర్నలిస్టులు, సంఘం నాయకుల మద్దతుతో ఫెడరేషన్ ను విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతున్నారు. జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయని సమస్యలపై దృష్టి పెట్టకుండా,ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారని. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయని విమర్శించారు.జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూ జేఎఫ్ ను చీల్చే కుట్రలు జరుగుతున్నాయని. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో బయటపడుతుందని ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ ను విచ్ఛిన్నం కానివ్వబోమని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫెడ్డరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెండ్యాల రంజిత్ కుమార్ ,గైని రమేష్ యూనియన్ సభ్యులు బత్తుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాటారంలో ఘనంగా

## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

కాటారం, సెప్టెంబర్ 21, మేజర్ సూర్య న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు, పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గారేపల్లి కూడలి లో గల ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నిలువెత్తు పూలమాలలతో అలంకరణలు చేసి, అంగరంగ వైభవంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాటారం మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ, తెలంగాణ జాతిపితగా ఖ్యాతికెక్కిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో, గారేపల్లిలో జరిగే కార్యక్రమానికి పద్మశాలీయులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు పులి అశోక్, కొండ వెంకటేశ్వర్లు, మాచర్ల రాజేందర్, వలస వెంకటేశ్వర్లు, గాదె రమేష్, దాసరి గట్టయ్య, పల్నాటి బలరాం, అమృతం సంతోష్, దోమల రాజశేఖర్, కనుకుట్ల శ్రీనివాస్, దోమల సురేష్, ఎలుగం రాజనారాయణ, కనుకుట్ల శ్రీను, ఎలుగం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ



చిట్యాల, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను ఆదివారం భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారా య ణరావు పరామర్శించారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో జాలిగపు కొమురయ్య, మండల కేంద్రంలో పెరుమాండ్ల కృష్ణ, అందుకుతండలో దాసారపు రాజయ్య, నైన్ పాక గ్రామంలో వావిళ్ళ రాములు, మండ రాజక్క, భిక్కనూరి లచ్చక్క తదితరులు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన వారి చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గూట్ల తిరుపతి నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమూరు, నక్క భాస్కర్, బుర్ర లక్ష్మణ్, దబ్బెట అనిల్, గంగాధరి రవీందర్, గుర్రం నర్సయ్య తదితరులు ఉన్నారు.





## అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మ

### ఆటపాటలతో ఆలరించిన మహిళలు, చిన్నారులు



పరకాల, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా మహిళలు, చిన్నారులు, యువతులు పెద్ద ఎత్తున జరుపుకునే బతుకమ్మ వేడుకలు పరకాల పట్టణంలో అంగరంగా వైభవంగా ప్రారంభమైనాయి. మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలలో మొదటి రోజు ఆదివారం మహిళలు, చిన్నారులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మలను పూజించారు. పరకాల పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల వద్ద మహిళలు, చిన్నారులు సాయంత్రం ఎంగిలి పూల బతుకమ్మలతో ఆట పాటలతో ఆలరించారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో సంబరాలు

చిట్యాల, సెప్టెంబర్ 21 మేజర్ న్యూస్: ఢిల్లీలోని హెచ్ సి యు లో ఏబీవీపీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ముష్కే అజయ్ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టులకు, కుల తత్వ సంఘాలకు స్థానం లేదని విద్యార్థులు జాతీయ వాదం వైపు నడుస్తూ ఏబీవీపీ ని గెల్పిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్ సి యు భూములను అమ్ముకోవాలని చూస్తే విద్యార్థులు ఓటుతో బుద్ధి చెప్పారు. యూనివర్సిటీలో ఎన్నికల్లో గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల పక్షానా, విద్యార్థుల కండగా ఎల్లప్పుడూ ఏబీవీపీ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు గుండ మణికుమార్, మైదం శ్రీకాంత్, మండల రాజమౌళి, గుర్రం రవీందర్, కళాశాల అధ్యక్షులు సాయి చరణ్, కౌశిక్, శశి వర్ధన్, కృష్ణ, అఖిల్ పాల్గొన్నారు.